# నినాదం

# తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం, తెలంగాణ
3 నవంబర్ 2025


## కమలం పువ్వుకే మీ అమూల్యమైన ఓటు : రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) : కమలం పువ్వు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి, జూబ్లీహిల్స్ అభివృద్ధికి, హైదరాబాద్ భవిష్యత్తు కోసం బిజెపిని గెలిపించాలని రవికుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా షేక్ పేట్ డివిజన్, ఓయూ కాలనీలోనీ డ్రీమ్స్ వ్యాలీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ వాసులతో నిర్వహించిన ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డితో కలిసి బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు నిజమైన మార్పు కోసం జూబ్లీహిల్స్ ఉపన్నికలలో బీజేపీ ఓటు వేయడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదు వారి గత పాలన పదేళ్ల విఫలమైన పాలన అని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. ఈ కాంగ్రెస్ గడిచిన 2 ఏళ్ల పాలనలో పేద ప్రజలను హైడ్రా పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సెటిల్మెంట్లు, దందాకు పాల్పడుతున్నారని అన్నారు. దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధిని, సంస్కరణలను, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఓటు వేసే ముందు ఒకసారి ఆలోచించి మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుపై వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఓం నమశివాయ స్కాలింగ్ బోర్డు బహుకరణ

అల్వాల్, నవంబర్ 2 (నినాదం): ఎన్నం లక్ష్మణ మూర్తి ఈరోజు మన వెస్ట్ వెంకటాపురం శివాలయంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో లక్ష్మణ్ మూర్తి కి ఓం నమశ్శివాయ స్క్రోలింగ్ బోర్డ్ బోర్డ్ ఓం నమశివాయ డిస్ప్లే బోర్డు బహుకరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అందరు పాల్గొన్నారు.




## ఉచిత వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి




మహేశ్వరం నవంబర్ 2 (నినాదం) : ఉచిత వైద్యాన్ని పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర కల్వకుర్తి నియోజకవర్గం ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ అండ్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని ఐక్యత ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్. 300 మందికి పైగా క్యాంప్ కి హాజరవ్వగా 239 మందికి విజయవంతంగా రక్త పరీక్షలు పూర్తి గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సేవలు అందుబాటులో లేక,ఆరోగ్యంపై తగిన అవగాహన లేక చిన్న సమస్యలు కూడా పెద్దలు సమస్యలుగా మారి ఇబ్బందిపడుతున్న నిరుపేదప్రజలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గ వ్యాప్తంగా "సుంకిరెడ్డి ఆరోగ్య భరోసా" కార్యక్రమంలో బాగంగా ఏర్పాటు చేస్తున్న"సుంకిరెడ్డి - ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్" సేవలను ఉద్దేశించి సుంకిరెడ్డి గారు మాట్లాడుతూ.. మేము మా ఐక్యత ఫౌండేషన్ ద్వారా సుంకిరెడ్డి ఆరోగ్య భరోసా అనే కార్యక్రమంతో..నియోజకవర్గం నిరుపేద కుటుంబాలకు అండగా ఉండేందుకు ఉచిత అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచామని, అలాగేకంటి సమస్యలతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని పేద ప్రజలఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ చూపునందించే ప్రయత్నం చేస్తున్నామని,వీటితో పాటు గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద కుటుంబాలు ఆర్థిక భారంతో వైద్య పరీక్షలు నిర్లక్ష్యం చేస్తున్నారని,మా ముఖ్య ఉద్దేశ్యం వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం,వారికి తగిన నివారణ చర్యలను సూచించడం,గ్రామ స్థాయిలో ప్రజలలో ఆరోగ్య అవగాహన కల్పించడం,అందుకే ఈ ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ కార్యక్రమాన్ని ప్రారంభించి,క్యాంపు లో ముఖ్యమైన డయాగ్నొస్టిక్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామని,తెలుపుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని ఈరోజు ఎల్లికట్ట క్యాంప్ లో దాదాపు 300 మందికి పైగా హాజరవ్వగా,239 మందికి విజయవంతంగా పరీక్షలు పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్యం గురించి ఇంత గొప్ప ఆలోచనతో ముందుకు వచ్చిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ"ఇంత విలువైన పరీక్షలు మా వద్దకే వచ్చి మా గ్రామంలోనే ఉచితంగా నిర్వహించి,లి రిపోర్ట్స్ అందజేశారని,అలాగే రిపోర్ట్స్ మేరకు డాక్టర్ సూచనలు, సలహాలు అందజేశారని, ఈ క్యాంప్ ద్వారా ఆరోగ్యానికి సంబందించిన వ్యాధులను ముందు నిర్ధారణతో తగిన జాగ్రత్తలు పాటిస్తూ మన ఆరోగ్యం పట్ల మనం పూర్తి బాధ్యతతో ఉండొచ్చని, మా గ్రామ ప్రజలకు ఒక మంచి అవకాశాన్ని చేరువ చేసి మాకు తోడుగా నిలిచిన సుంకిరెడ్డి గారు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో.. గ్రామస్తులు మాజీ సర్పంచ్ లింగమయ్య,గ్రామ సీనియర్ నాయకులు బంగారయ్య,మధు, కృష్ణయ్య శెట్టి, మల్లారెడ్డి,మధు సూదన్ రెడ్డి,కేశవులు,రవి, నంద్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అపర అన్నవరం...మరో శబరిమల

### 3 నుండి గూడెం సత్యనారాయణ స్వామి కార్తీక పౌర్ణమి జాతర



"శ్రీ రత్నగిరీశాయ గౌతమీ తీరవాసినే, ఆదినారాయణాయ శ్రీసత్య దేవాయ మంగళమ్", తెలంగాణ ప్రాంతంలోనే అరుదైనదై, పవిత్ర గోదావరి నదీ తీరాన గుట్టపై వెలసి, సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురికి 11కిలో మీటర్ల దూరాన మంచిర్యాల జిల్లా సరిహద్దున దండేపెల్లి మండలం గూడెం వద్ద భక్తుల పాలిటి వరదునిగా వాసి కెక్కిన సర్వజన బాంధవుడైన గూడెం రమా సహిత సత్యనారాయణ స్వామి కార్తీక పౌర్ణమి జాతర వేడుకలు నవంబర్ 3 నుండి అత్యంత వైభవంగా జరుగ నున్నాయి.

పూర్వము గూడెం గ్రామ వాస్తవ్యుడైన శ్రీ గోవర్దన పెరుమాండ్ల స్వామి అనే చాత్తాద శ్రీ వైష్ణవునికి శ్రీ స్వామి, స్వప్న దర్శనం గావించి, మీగ్రామ శివారు రాట్నపు చెవులు కొండపై వెలిశాను అని చెప్పారట. అది స్వప్నమే కదా! అని విశ్వసించక మిన్నకుండి నాడట. కాని మరునాడు స్వప్నములో మళ్ళీ స్వామి రావడంతో... పెరుమాండ్ల స్వామి కొండ ఎక్కి, స్వామి వెలసిన చోటు కోసం వెతక నారంభించి తిరిగి తిరిగి ఎంత వెతికినా 'జాడ తెలియక పోవడంతో సాయంత్రం ఇంటి కేగి నిద్రకు ఉపక్రమించగా, నీవుండే జాడ తెలుసుకునేంత జ్ఞానము నాకెక్కడిది స్వామి? నన్ను మన్నించి దర్శనమివ్వు! అని మనసులో తలచుకొని నిద్రించడం జరిగింది. ఆ రాత్రి స్వప్నములో స్వామి అగుపించి ఆ కనపడుతున్న అదే రాట్నపు చెవుల కొండపై ఒక చిన్ననీటి కొలను (సారితే) దానికి దగ్గరగా ఉత్తర దిశలో ఉన్న గుహలో నేనున్నాను అని చెప్పి అదృశ్యమైనాడు. తెల్ల వారగానే ఆతృత పట్ట జాలక కొండపై వేగి కలలో అగుపించిన గుహలో వెదికితే, గుహలో చిన్న విగ్రహం దర్శనమిచ్చింది. విగ్రహన్ని వెంటనే పెరుమాళ్లు పరుగున వెళ్ళి గోదావరిలో శుచిగా స్నానమాచరించి పూజా ద్రవ్యాలతో కొండ చేరుకొని విగ్రహమున్నచోట శుభ్రపరచి స్వామివారికి అభిషేకాదులు, పూజలు జరిపి నైవేద్యం పెట్టగా, విషయం తెలుసుకున్న . గ్రామ ప్రజలు కొండను చేరుకొని స్వామి దర్శనం చేసుకున్నారు. దైవ ప్రభావము చేత వారి కోరికలన్నియు తీరాయట. ఇలా కొండ పై దేవుడు వెలిశాడన్న వార్త ఊరూరా పాకి అందరూ దర్శనానికి రావడం మొక్కడము భక్తుల కోర్కెలు తీరడము, పెరుమాండ్లు ప్రతి రోజు స్వామి వారికి పూజాధికాలు, నిర్వహించడము ద్వారా స్వామి మహత్యము తొందరలో అందరికి తెలిసి పోవడము జరిగింది.

రోజులు గడిచిన కొలది శ్రీ పెరుమాండ్లు స్వామి ఆలోచించి శ్రీ సత్యనారాయణ స్వామి, రమాదేవి విగ్రహాలు పెద్దవి చేయించి భక్తుల సహకారముతో ఆలయ నిర్మాణము గావించి శ్రీ క్రోధి నామ సంవత్సర మాఘ శుద్ధ దశమి (1964) లో విగ్రహ ప్రతిష్ట చేశారు. కొండ పైకి




వెళ్ళుటకై దారి, మంచి నీటి బావి త్రవ్వించారు. నాటి నుండి అసంఖ్యాక భక్తుల కోర్కెలు తీర్చుతూ శ్రీ స్వామి వారు నిత్య వినూత్న కళలతో వెలుగొందు చున్నాడు. ఈ దేవాలయము తెలంగాణలో ఎంతో ప్రసిద్ధి గాంచిన ఏకైక శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయము. కొండకు దాదాపు 1.కి.మీ. దూరాన పరమ పవిత్రమైన గోదావరి నది ప్రవహిస్తున్నది. భక్తులు అందు స్నానమాచరించి శ్రీ స్వామి వారిని దర్శించుకొనుట పరిపాటి. ఈ దేవస్థానములో ఎక్కువ సంఖ్యలో శ్రీ



స్వామి వారి వ్రతమును చేసుకుంటారు. కుంకుమార్చనలు, అష్టోత్తరములు, అభిషేకము, హారతులు, ఇత్యాది అర్చనలు చేయించుకొని భక్తులు భగవదనుగ్రహ పాత్రులు అవుతున్నారు. గోదావరి తీరాన ఒక గుట్టపై సత్యనారాయణ స్వామి, అదే ప్రాంతంలో పక్కన ఎత్తైన ప్రదేశంలో అయ్యప్ప స్వామి వెలసి, తెలంగాణలో అపర అన్నవరంగా, మరో శబరిమలైగా పెరిన్నకగన్న గూడెం గుట్ట విశేష ప్రాధాన్యత కలిగి ఉంది. ఈ నెల 3నుండి 5వరకు కార్తీక పౌర్ణమి జాతర నిర్వహణకై దేవస్థానం వ్యవస్థాపక కుటుంబ సభ్యులు, అర్చకులు, కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాల నిర్వహణకై తగు ఏర్పాట్లు గావిస్తున్నారు. మారహిత శ్రీసత్యనారాయణ స్వామి ఆలయంలో ఈ నెల 3వ తేదీన విష్వక్సేన ఆరాధన, పుణ్యాహ వచనము, అంకురారోపణము, అగ్ని ప్రతిష్ఠ, నిత్య హవనము, బలిహరణం, తీర్థప్రసాద వితరణ, గోధూళిక సమూహూర్తమున తులసీ కల్యాణం, 4న నిత్య హవనము, బలిహరణము, 5న కార్తీక పౌర్ణమి రోజున నిత్య హవనం, బలిహరణం, మహా పూర్ణాహుతి, యజ్ఞ పరి సమాప్తి, మహదాశీర్వచనం, తీర్థ ప్రసాదాల వితరణ తదితర ఉత్సవ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో మంచిర్యాల, కరీంనగర్, జగిత్యాల ఆర్టీసీ వారు ప్రత్యేకంగా బస్సులు నడప నున్నారని ఈఓ శ్రీనివాస్ సంకటాల వివరించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## వైభవంగా నందిని సాయికిరణ్ నిశ్చితార్థం



**మహేశ్వరం, నవంబర్ 2 (నినాదం ):** హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ కు చెందిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సీనియర్ నాయకులు టీల్ లాల్ కుమారుడు సాయికిరణ్, స్థానిక నాయకులు కేతావత్ తులసి రామ్ నాయక్ కుమార్తె నందిని సాయికిరణ్ తో నిశ్చితార్థం అత్యంత వైభవంగా నిర్వహించారు. నిశ్చితార్థం వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, గ్రామ పెద్దలు నాయకులు స్థానిక నాయకులతో ఈ వేడుకలో పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొని వారి బంధువుల, మిత్రుల, కుటుంబం సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అభిమానులు బంధువు మిత్రులు, కుటుంబ సభ్యులు పెద్దలు చిన్నలు తదితరులు పాల్గొన్నారు.

## యువత మతం మత్తులో కాదు ఉపాధి అవకాశాలు కోసం పోరాడాలి




**మహేశ్వరం, నవంబర్ 2 (నినాదం):** నవంబర్ 1 నుంచి 7 వరకు డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాలు జంగం రెడ్డి డివిజన్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం డివైఎఫ్ఐ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎ కృష్ణ నాయక్ ఈ సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కార్యదర్శి హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఈ కృష్ణ నాయక్ మాట్లాడుతూ..... భారతదేశంలో యువకులు మతం మత్తులో వెళ్లకుండా తమ హక్కుల ఉపాధి నాణ్య నాణ్యతమైన విద్య కోసం ప్రస్తుత యువకులు భారతదేశంలో ఎదుర్కొంటున్న సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తూ, దేశభక్తి ఎదురై దేశభక్తి కలిగిన సంఘంగా, దేశంలో అత్యధిక సభ్యత్వం కలిగిన సంఘంగా,యువజన ఉద్యమాల రథసారథిగా డివైఎఫ్ఐ ఉంది అని దేశంలో యువత పెడదారి పడుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల కోసం ఇచ్చిన హామీ అమలు చేయకుండా యువతను మోసం చేస్తున్నాయని, దేశంలో యువ శక్తి నిర్వీర్యం అయిపోతుందని, ఇలాంటి సందర్భంలో యువతను సక్రమమైన మార్గంలో నడిపేందుకు డివైఎఫ్ఐ నడుంబించిందని ఆయన అన్నారు. ఏర్పడిన తర్వాత ఈ దేశం కోసం సంఘం కోసం అనేక మంది డివైఎఫ్ఐ నాయకులు ప్రాణాలు అర్పించారని , వారి త్యాగాలతో డివైఎఫ్ఐ ఈరోజు దేశంలో అతిపెద్ద యోజన సంఘం గా ముందుకు పోతుందని ఆయన అన్నారు. ఈ దేశంలో యువజన సంఘాలను ముందు నడిపించే రథసారధిగా డివైఎఫ్ఐ ఉందని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. 1980లో పంజాబ్ ముత్యానాలో నవంబర్ ఒకటి, రెండు,మూడు తారీకుల్లో ఏర్పడిందని అందుకే రాష్ట్ర వ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆవిర్భావ కార్యక్రమాల ఘనంగా నిర్వహించాలని అని పిలుపునిచ్చారు. మా దేహం ముక్కలైనా ఈ దేశాన్ని ముక్కలు కానీవని దేశ సమగ్రత, ఐక్యత కోసం పని చేసిన సంఘం డివైఎఫ్ఐ అన్నారు. దేశంలో యువత ఎదుర్కొంటున్న సమస్యల పైన మరియు దేశంలో ఉన్న యువతకు సక్రమమైన మార్గంలో పెట్టడం కోసం డివైఎఫ్ఐ పనిచేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకులు శ్రీను రాజేష్ ఆంజనేయులు గోవింద్ దినేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హిందీ చిత్ర పరిశ్రమలో అగ్రగామి పృథ్వీరాజ్

### నేడు పృథ్వీ రాజ్ కపూర్ జన్మదినం



భారతీయ థియేటర్ యొక్క మార్గదర్శకుడు మరియు హిందీ చిత్ర పరిశ్రమలో అగ్రగామి అయిన పృథ్వీరాజ్ కపూర్ 1906 లో నవంబర్ 3 న జన్మించారు. పృథ్వీరాజ్ కపూర్ బాలీవుడ్ యొక్క ప్రసిద్ధ కపూర్ కుటుంబానికి పితృస్వామ్యుడు. అతను పాకిస్తాన్లోని లియాల్పూర్ (ఇప్పుడు ఫైసలాబాద్) లో జన్మించాడు. పృథ్వీరాజ్ కపూర్ తన స్వస్థలమైన లిల్లాపూర్ మరియు పెషావర్లలో థియేటర్ ఆర్టిస్ట్ గా తన నటనా వృత్తిని ప్రారంభించాడు. 1928 లో, పృథ్వీరాజ్ తన అత్త నుండి అరువు తెచ్చుకున్న కొంత డబ్బుతో బొంబాయికి (ఇప్పుడు ముంబై) వెళ్లి ఇంపీరియల్ ఫిల్మ్స్ కంపెనీలో చేరాడు.

సంస్థలో, అతను సినిమాల్లో చిన్న పాత్రలు చేయడం ప్రారంభించాడు. 1929 లో కపూర్ తన మూడవ చిత్రం సినిమా గర్ల్ లో మొదటి ప్రధాన పాత్రను పొందాడు.దో ధారి తల్వార్ , షేర్-ఎ-అరా బి ప్రిన్స్ విజయకుమార్ వంటి తొమ్మిది నిశ్శబ్ద చిత్రాలలో పృథ్వీరాజ్ నటించారు. 1931 లో, భారతదేశం యొక్క మొట్టమొదటి టాకీ, ఆలం అరా విడుదలైంది. చారిత్రక చిత్రంలో కపూర్ సహాయక పాత్ర పోషించారు.ప్రఖ్యాత థియేటర్ నటుడిగా, పృథ్వీరాజ్ బ్రిటిష్ ప్లేహౌస్ అయిన గ్రాంట్ ఆండర్సన్ థియేటర్ కంపెనీలో చేరారు. ఏదేమైనా, అతను చేరిన వెంటనే కంపెనీ ఇంగ్లాండ్ కు మారింది.

1946 లో, పృథ్వీరాజ్ కపూర్ పృథ్వీ థియేటర్స్ అనే థియేటర్ సంస్థను స్థాపించారు, పృథ్వీరాజ్ పృథ్వీ థియేటర్లలో పెట్టుబడులు పెట్టారు, ఇది భారతదేశం అంతటా చిరస్మరణీయమైన ప్రదర్శ నలను అందించింది. ఈ నాటకాలు అత్యంత ప్రభావవంతమైనవి మరియు భారత స్వాతంత్ర్య ఉద్యమం మరియు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడానికి యువతను ప్రేరేపించాయి. 16 సంవత్సరాల ఉనికిలో, థియేటర్ 2,662 ప్రదర్శనలను ప్రదర్శించింది. ఇందులో పృథ్వీరాజ్ ప్రధాన నటుడిగా నటించారు. 1996 లో, థియేటర్ యొక్క గోల్డెన్ జూబ్లీలో, ఇండియన్ పోస్ట్ రెండు రూపాయల పోస్టల్ స్టాంప్ను జారీ చేసింది. భారతీయ సినిమా యొక్క 100 సంవత్సరాల సందర్భంగా, అతని పోలికను కలిగి ఉన్న మరొక తపాలా బిళ్ళను ఇండియా పోస్ట్ 3 మే 2013 న విడుదల చేసింది. అతని ప్రసిద్ధ



నాటకాల్లో ఒకటైన ఒక ముస్లిం మరియు అతని హిందూ స్నేహితుడి కథ. 13 ఏప్రిల్ 1947 న ప్రారంభమైన "పఠాన్" నాటకం. ఇది ముంబైలో దాదాపు 600 సార్లు వేదికపై ప్రదర్శించ బడింది. 1950 దశాబ్దం చివరి నాటికి, ట్రావెలింగ్ థియేటర్ యొక్క యుగం సినిమా ప్రభావ కారణంగా అంతిమ దశకు చేరుకుంది. క్రమంగా పృథ్వీ థియేటర్ కార్యకలాపాలను నిలిపివేసాడు. తన సొంత కుమారులతో సహా చిత్రనిర్మాతల నుండి అప్పుడప్పుడు ఆఫర్లను అంగీకరించాడు. తన కుమారుడు రాజ్‌తో కలిసి 1951 చిత్రం అవారాలో తన సొంత భార్యను తన ఇంటి నుండి బయటకు నెట్టివేసిన కఠినమైన న్యాయమూర్తిగా కనిపించాడు. తరువాత, పృథ్వీ థియేటర్ ఇండియన్ షేక్స్పియర్ థియేటర్ సంస్థ "షేక్స్పియెర్నా" తో విలీనం అయ్యింది. సంస్థ 5 నవంబర్ 1978 న ముంబైలో పృథ్వీ థియేటర్ ప్రారంభోత్సవంతో శాశ్వత గృహాన్ని పొందింది. అతని చిత్రాలలో ఒకటి, కల్ ఆజ్ అవుర్ కల్ , కపూర్ కుటుంబానికి చెందిన మూడు తరాలు - కుమారుడు రాజ్ కపూర్, మనవడు రణధీర్ కపూర్ మరియు పృథ్వీరాజ్. పృథ్వీరాజ్ తండ్రి, దేవాన్ బాషేశ్వర్నాథ్ కపూర్ కూడా రాజ్ కపూర్ చిత్రం అవారాలో అతిథి పాత్రలో నటించారు . ఈ విధంగా, కపూర్ కుటుంబం భారతదేశంలో ఐదు తరాల సినీ కళాకారులను కలిగి ఉన్న ఏకైక కుటుంబంగా మిగిలిపోయింది. ఆలం ఆరా (1931) (భారత మొదటి టాకీ సినిమా)బీ విద్యాపతి (1937)బీ సికందర్ (1941)బీ

ఆవారా (1951)బీ ఆనంద్ మఠ్ (1952)బీ పర్దేశీ (1957)బీ

మొఘల్ ఎ ఆజం (1960) (అక్బర్ చక్రవర్తి పాత్ర)బీ జిందగీ (1964)బీ

ఢాకూ మంగళ్‌సింగ్ (1966)బీ

హీర్ రాంఝా (1970)బీ కల్ ఆజ్ ఔర్ కల్ (1971)బీ సాక్షాత్కార - (కన్నడ) (1971)బీ తదితరాల్లో భిన్నమైన పాత్రలలో ప్రతిభ కనబరిచిన నటునిగా గుర్తింపు పొందారు. అతను పంజాబీ చిత్రాలలో నానక్ దుఖియా సబ్ సంసార్ (1970) మరియు మేలే మిత్రాన్ దే (1972) లలో కూడా నటించాడు .మొఘల్ ఎ ఆజం (1960)లో అక్బర్ పాత్ర మరువ లేనిది.

1954 లో ఆయనకు సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ , మరియు 1969 లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డులను ప్రదానం చేసింది. ఎనిమిదేళ్లపాటు నామినేటెడ్ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. 1972 మే 29న (వయసు 70) మరణించాడు. పృథ్వీరాజ్ కు కుమారులు షంషేర్ రాజ్ (షమ్మీ) మరియు బల్బీర్ రాజ్ (శశి) (వారు ప్రసిద్ధ నటులు మరియు చిత్ర నిర్మాతలుగా మారారు), కుమార్తె ఉర్మిలా సియాల్. 1949%-% రాష్ట్రపతి మెడల్బీ 1954%-% సంగీత నాటక అకాడమీబీ ఫెలోషిప్. (సంగీత నాటక అకాడమీ ద్వారా)బీ 1956%-% సంగీత నాటక అకాడమీ అవార్డు (సంగీత నాటక అకాడమీ ద్వారా)బీ 1969%-% భారత ప్రభుత్వం నుండి పద్మభూషణ్ అవార్డులను అందు కున్నారు. ఆయనకు మరణానంతరం 1971 సంవత్సరానికి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు లభించింది.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## ఆమె అందాన్ని చూశాక

రోజుకు కొన్ని అక్షరాలను పలకరిస్తూ
కొన్ని పదాల తో చెలిమిని చేస్తూ
నాలుగు అందమైన కవితలు
అల్లుకుంటూ
కాల చక్రంతో నేను కదిలి పోతుంటే
ఇన్ని రోజులు ఎక్కడ దాగి ఉందో
ఏమో తెలియదు కానీ ఓ అందమ్మైన
కాశ్మీర్ ఆపిల్
అనుకోకుండా నా ఎదపైన వాలి
నా ఆనందానికి అవధులు లేకుండా
చేసింది

ఆమె అందాన్ని చూశాక
నా కనురెప్పలు వాల్చడం
మరిచిపోయాయి
ఆమె మోముని చూశాక
నా పాదాలు నడక మరిచిపోయాయి
ఆమె మాటల మధుర గుళికలు తిన్నాక
నన్ను నేను పూరా మరిచిపోయాను

ఆమె రూపము కృష్ణ శాస్త్రి కమ్మని
కవిత
వేటూరి ప్రణయ గీతాల మాలిక
భువనచంద్ర భావుకతకు చక్కని గీతిక
చంద్ర బోస్ ప్రాసలకు ప్రాణమైన వీచిక
కవులు ఎంత పొగిడిన కొంత మిగిలే
రామప్ప శిల్పం ఆమె

నా ఒంటికి ఐన గాయాల సూదులను
ఆమె నవ్వుల లేపనాలతో మాన్పుతుంది
నా మనసు కడలిలో కల్లోలం చెలరేగితే
ఆమె హాస్యపు చినుకులతో
తడుపుతుంది
ఆమె కరుణ పరిమళాలను నా వైపు
ఒంపుతూ నా గుండె పై గోపురంలా
నిలుస్తుంది

అప్పుడప్పుడు ప్లీడర్ లాగా నా పై
ప్రశ్నల
వర్షం కురిపించి నన్ను తికమక
పెడుతుంది
ఉషోదయాన ఆమె నుండి వచ్చే ఫోన్
కాల్
నాకు నిత్యం ప్రార్థన గీత మవుతుంది
ఆమె పలకరింపులతో నేను
పులకరింపులకు
గురై రాత్రిపూట నా కనురెప్పలు
హాయిగా
మూసుకుంటున్నాయి

– తాటిపాముల రమేశ్ ( తార )
7981566031